# శాంతికోసం

మానవ జీవితంలో అన్నింటికన్నా భయంకరమైనది ఒంటరితనం మనుష్యులు దేనినైనా భరించగలరు కాని ఒంటరి తనాన్ని భరించలేరు అందులోనూ మానసికంగా ఒంటరి తనాన్ని భరించడం మరింత దుస్సాధ్యం ఆ ఒంటరితనమే ఇందిర హృదయాన్ని క్షణక్షణం కలచివేస్తోంది ఇందిరకు పెద్దబంగళా, కారు, కావలసినంత సిరిసంపదఉంది. ఇందిర భర్త పెద్ద ఆఫీసరు ఆమె చెప్పిన వన్నీ చేసేందుకు ఎంతో మంది నౌకరులు ఉన్నారు. జీవితమంతా తోడూనీడగా ఉండవలసిన భర్త అనురాగన్ని మాత్రం పోగొట్టుకుంది.

భర్త రాకకోసం ఎదురుచూస్తూ కూర్చుంది ఇందిర అంతానిశ్శబ్దలో ఫేనుమాత్రం అప్పుడప్పుడు నిశ్శబ్దాన్ని భరించ లేనట్టుగా నిట్టూరుస్తూ తిరుగుతోంది. నిరీక్షణ నిరీక్షణలోనే చాలాసేపు గడచిపోయింది గడియారం పన్నెండు గంటలు కొట్టింది అర్ధరాత్రి పన్నెండు అనుకుంది ఇందిర పెద్ద లైటు ఆపేసి బెడ్‌లైట్ వేసింది అప్రయత్నంగానే తలుపు తీసికొని వాకిట్లోకి వెళ్ళింది ఆరోజుపున్నమి నిండు జాబిలి లోకానికి ఆనందపు వెన్నల పంచి పెడుతున్నాడు చల్లని గాలి ఇందిర తనువుకు హాయిగా సోకింది ఆకాసంవైపు చూస్తూ అలాగే నిలబడిపోయింది. ఇలా వెన్నల రాత్రులు ఇందిర, రఘు హాయిగా ఆనందముగా ఎన్నిగడిపారని ? ఇప్పుడు తనకు ఆ అదృష్టంలేదు. ఇందిర నిట్టూరుస్తూ లోపలికి వెళ్ళిపోయింది. ఉయ్యాలలో శాంతి ఏడుస్తోంది తనూ ఒంటిరి తనాన్ని భరించలేకనేమో ఉయ్యాలలో ఉన్న శాంతిని చేతులోకి తీసికొంది ఇందిర గుండెకు హత్తుకొని

శాంతిని - సముదాయించింది అమ్మ ఎత్తుకోగానే శాంతి ఒంటరితనం మాయమైపోయిందేమో తన బిడ్డచేతులతో ఇందిరముఖం పట్టుకొని ఏవేవో ఊసులు చెబుతోంది శాంతి అవేవీ వినే స్థితిలో లేదు ఇందిర మరో అరగంట గడిచిందనే సూచిస్తూ గడియారం మరోసారి శబ్దం చేసింది. ఇందిర కూడా మరోసారి భారంగా నిట్టూర్చింది.

మౌనంగా తలుపు తట్టాడు రఘు అప్రయత్నంగానే "ఎవరు" ? అంది నేనే ఇందిరా త్వరగా తలుపుతియ్యి" అన్నాడు రఘు. తలుపుతీసి అతని ముఖంలోకి చూసింది ఇందిర. నైట్‌క్లబ్‌లో గడిపి బాగా త్రాగిన లక్షణాలన్నీ అతనిలో ఆమెకు కనిపించేయి "తాగిగారా" అంది బాధగా ఇందిర జవాబు చెప్పకుండానే వెళ్ళిపోయాడు రఘు. ఇందిర ప్రశ్నకు అతనేమి జవాబు చెప్పలేదు త్రాగలేదని అబద్ధం చెప్పి తనను నమ్మించలేదు నిజంగా ఆమె తను చెప్పకుండానే తెలుసుకుంది. ప్రతీరోజు అతను త్రాగుతూనే ఉన్నాడు. నిజానికి తను ఈ అలవాటుకి బానిస అయి పోయాడు మధువుకు అతడెంత దూరంగా ఉండాలనుకొన్నా ఉండలేకపోతున్నాడు. తన ఈ అలవాటులో తన ప్రాణం కంటే ఎక్కువైన ఇందిరకు తీరని అన్యాయం చేస్తున్నాడని అతనికి తెలుసు కాని అతన్ని అంతగా వశంచేసుకుంది మధువు. దానితో పాటే మిగిలిన దురలవాటులన్నీ అలవడి పోయేయి. ఖరీదైన క్లబ్బుల్లో కొత్తకొత్త ఫ్రెండ్స్ మధ్య విలాసంగా రాత్రులు గడపటం అర్ధరాత్రి వేళకు ఇంచుమించు వశం తప్పుతున్న శరీరంతో తూలిపోతూ ఇంటికి రావడం తనకోసం కళ్ళల్లో ఒత్తులు వేసికొని ఎదురుచూసి

ఇందిరను చూసి బాధపడడం ఇక ఎప్పుడూ ఈ వ్యసనాల జోలికి పోనని మర్నాడు భార్య చేతిలో చెయ్యి వేయడం మామూలే రఘుకు.

గదిలో మంచంమీద పడుకొని ఏవేవో ఆలోచిస్తున్న రఘు ఇందిర పిలుపుకు ఉలిక్కి పడ్డాడు "భోజనం వేళ ఎలాగు దాటిపోయింది ఈ పాలు తీసుకోండి అంది నెమ్మదిగా అమృత కలశంతో ఎదుట నిలచిన దేవతలాగ అనిపించింది. నిజంగా ఇందిర దేవత కాదు దేవతకన్నా ఎక్కువ ఏదేవత లోనూ సహనం అనురాగం ఇందిరలో ఉన్నాయి. అందికే అతను ఆమెను అంతగా ప్రేమించాడు ఆరాధించాడు మరి ఇప్పుడు మధువుకి లొంగిపోయి ఆమెకు తీరని అన్యాయం చేస్తున్నాడు. నిదురలో వాలిపోబోయే సమ-యంలో అతనిలోని మమత మేల్కొంది. లేచి మంచము మీద కూర్చున్నాడు ఇందిర చేతిలోని పాలగ్లాసు అతి మృదువుగా అందుకున్నాడు నా ప్రక్కనే కూర్చో అన్నాడు లాలనగా ఇందిర మనసు తియ్యని అనుభూతితో నిండి పోయింది. అతని ప్రక్కన కూర్చుంది. పాలగ్లాసు చేతుల్లో ఉంచుకొని పరధ్యానంగా ఏదో ఆలోచిస్తున్న భర్తతో "పాటు వేడిగా లేవా" ? అతనితో ఏవైనా మాటలాడాలని అడిగింది. అతనికి ఆ నిముషంలో పాలు రుచించవని తెలిసినా అమె మీద వున్న అనురాగనికి తాగేసాడు మౌనంగా సగం పాలతో వున్న గ్లాసు ఆమెకందిచేడు. ఇందిర మనస్సు ఏవేవో తొలినాటి మధుర స్మృతులతో నిండిపోయింది. పాల గ్లాసు చేతులో వుంచుకొని అలాగే ఆలోచిస్తూ వుండి పోయింది "నువ్వు భోజనం చెయ్యలేదు కదా పాలుతీసుకో"

అన్న భర్తమాటకు వులిక్కి పడింది. అతను విడచి ఇచ్చిన పాలు అమృతంలా అనిపించాయి అతను నిద్రలోకి జారుకున్నాడు ఇందిర హృదయం మాత్రం గత స్మృతులతో బరువెక్కి పోయింది. నిద్రపోవాలని ఎంత ప్రయత్నించినా ఆమె మనస్సులో ఏవేవో ఆలోచనలు ముసురుకుంటున్నాయి కలవర పెడుతూ నిజానికి తనే రఘుని దూరం చేసుకుంది దేవుడులాంటి భర్త అనురాగాన్ని కోల్పోయింది

పెళ్లైన క్రొత్తలో ఎంతో అన్యోన్యంగా వుండేవారు ఇందిరను తన సర్వస్వంగా భావించేవాడు రఘు. తను మాత్రం రఘుని తన దైవంగా ఆరాధించింది. రఘు ఇందిర దాంపత్యం అందరికీ ఆదర్శ ప్రాయంగా వాళ్ళ అనురాగానికి ప్రతిరూపంగా ముద్దులొలికే పాప వాళ్ళని అమ్మా నాన్నల్ని చేసింది ఏడాది తిరక్కుండానే ఇద్దరి మనసులు క్రొత్త అనుభూతితొ నిండిపోయాయి. లోకంలో తనకు అందని అదృష్టం ఏదీ లేదనిపించేది ఇందిరకు. యిద్దరికి నచ్చినపేరు పెట్టుకున్నారు. శాంతి ఆట పాటలలో లోకం మరచి పోయేది ఇందిర తన పాపాయికి జలుబు చేసినా తహ తహ లాడిపోయెది ఇందిర, పాప ఏమైపోతుందోఅని రఘు ముచ్చట పడి శాంతిని షికారు తీసికొనివెళితే రాగానే బొలెడంత హడావడి చేసీ దిష్టి తీసేది. ఏమిటి యిందిరా మరీ యింతచాదస్తం అనేవాడు రఘు నవ్వుతూ అందరి దృష్టి తగిలితే మన చిట్టి శాంతి చిక్కిపోతుంది" అనేది యిందిర అవును మరి నీ చిట్టి శాంతి పుట్టేక నన్నుకూడా మరచిపోతున్నావు నువ్వు నాకంటే నీకు అదే ఎక్కువ అయింది యిప్పుడు. ఎగతాళి చేసేవాడు రఘు ఆమాట తను నిజంచేసిందా. శాంతి

కోసం అతన్ని నిర్లక్ష్యం చేసింది ఆసలు తనే శాంతి కోసం అతన్ని నిర్లక్ష్యం చేసిఉండకపోతే తనరఘు ఈ దురలవాట్లకు బానిస అయ్యేవాడు కాదు. ఇందిర నీళ్ళునిండిన కళ్ళతో భర్త వైపు చూసింది అదమరచి నిద్రపోతున్నా అతనిముఖంలో ఏదోవ్యాకులత, అలసట ఆమెకి కనిపించాయి ఆప్యాయితతో అతనిచుట్టూ చేయివేసింది. "ఇందిరా" "ఇందూ" అంటూ నిద్రలో కలవరించాడు రఘు. అతను తనను పిలిచినట్లే అనిపించింది యిందిరకు అకస్మాతుగా ఆమెకు వాసవదత్త గుర్తుకు వచ్చింది తను కాలేజీలో చదివే రోజుల్లో "స్వప్న వాసవదత్త" నాటకంలో వాసవదత్త పాత్రను అభినయించి ప్రథమ బహుమతి గెలుచుకుంది వాసవదత్త మరణించిందని తెలిసినా ఆమె భర్తకు ఆమెమీద అనురాగం చెదరలేదు. మరి తాను పూర్తిగా అనురాగనికి దూరమైపోయింది అందుకు తనే కారణం తనను మాతృమూర్తి చేసి మురిపించిన తన శాంతి విషజ్వరం వచ్చి తనను అశాంతిలో ముంచిశాశ్వతంగా వదలి వెళ్ళిపోయింది. అప్పుడు తనకీ లోకమంతా శూన్యంగా తోచింది. తనకు సర్వస్వం అయిన భర్త ఉన్నాడని కూడా గమనించకుండా శాంతికోసం పిచ్చిదానిలా అయిపోయింది. ప్రతీక్షణం శాంతి తన ఒడిలో ఉన్నట్లే అనిపించింది ఇందిరకు తను మరచిపోవాలిని ప్రయత్నించినా శాంతి గౌను, బొమ్మలూ, ఉయ్యాల, పాలసీసా శాంతి క్షణక్షణం గుర్తు చేసేవి తన ఒడిలో ఆడుకుంటూ ఉంటూ ఉన్న చిన్నారి శాంతిని ఎవరో బలవంతంగా లాక్కు పోతున్నట్లుగా అనిపించేది యిందిరకు. అలా అనిపించి నప్పుడల్లా "కెవ్వున కేకవేసి పడిపోయేది యిందిర. ఎలాగైనా యిందిరను మళ్ళీ మామూలు మనిషిని చెయ్యాలనీ ఎంతగానో ప్రయత్నించాడు

గఘు". ఎందుకు బాధపడతావ్ ఇందిర కాస్సేపు అలా సినిమాకో, పార్కుకో వెళదాం త్వరగా తయారవ్వ అనేవాడతను నా శాంతి లేదండి ఇంక నాకు ఈలోకంలో ఏమిమిగిలింది నేనెక్కడికి రాలేను అంటూ వెక్కి వెక్కి ఏడ్చేది

అదేమిటి ఇందిరా మనమేమంత ముసలివాళ్ళం అయిపోయాము ఏం మరో ఏటికి మళ్ళీ శాంతి పుడుతుంది ఇంత మాత్రాన జీవితాన్ని "ఇంత దుర్భరంగా మార్చేసుకుంటావా ఏం" అతనెంత నచ్చచెప్పినా ఇందిర శాంతిని మరచిపోలేక పోయింది ఆమెకు మళ్ళా జీవితం మీద అభిరుచి కలిగించాలని, తనదాన్ని చేసుకోవాలని ఎన్నెన్ని విధాల ప్రయత్నించినా సాధ్యం కాలేదు అతనికి. అతనోడపోయాడు అతని మనస్సు అలసిపోయింది ఇందిర శాంతి కోసం పిచ్చిదానిలా అయిపోతే అతను శాంతిని క్లబ్బుల్లో వెతుకుతున్నాడు. మధ్యం ఇచ్చేమత్తులోను పేక దస్తాలోను అతనికి తాత్కాలికంగా మనశ్శాంతి లభించేది ఈ విషయాన్ని తన సహధర్మచారిణి గమనించ లేకపోయేసరికి, కొంత కాలనికి అదే అతని జీవితంగా స్థిరపడిపోయింది. ఆ ఇందిర మనస్సు మార్చ లేకపోయినా ఆమెతో దాంపత్య జీవితం మాత్రం గడప గలిగేవాడు. తత్ఫలితంగా మరొకసారి తల్లి అయిన ఇందిర తేరుకొని భర్త స్థితిని గమనించింది.

అతన్ని ఈ దురలవాట్లనుంచి దూరంచేసి తిరిగి తన వాణ్ణి చేసికోవాలని ఎంతో ప్రయత్నించి అలసిపోయి విఫలురాలు అయ్యింది ఇక అతను మారడు అసాధ్యం. ఏ స్త్రీ చేయకూడని పొరపాటు చేసింది తను. "శాంతి కోసం" జీవితమంతా కంటికి రెప్పలా కాపాడుకోవలసిన

భర్తను నిర్లక్ష్యం చేసింది ఇప్పుడు రఘు మారడం అసాధ్యం. ఇక జీవితంలో తను గమ్యాన్ని చేరుకోలేదు. అసలు తనిక జీవించి ప్రయోజనం లేదు. ఎన్ని ఉన్నా స్త్రీకి జీవితాంతం కావలసిన భర్త అనురాగాన్ని కోల్పోయిన తను ఎందుకోసం బ్రతకాలి, తన జీవితాన్ని ముగించాలని నిశ్చయానికే వచ్చింది ఇందిర. తెల తెల వారుతోంది అంతవరకూ నిద్రలో ఉన్న లోకమంతా నూతన చైతన్యంతో మేల కొంటూంది కాని ఇందిర మనస్సు మాత్రం మెదువాలిపోయింది తన జీవితంలో మరోసారి తెల్లవారకూడదు. తాను చీకటిలో కలసిపోవాలి. ఇందిర ఆలోచిస్తూనే ఉంది శాంతి ఒక్కసారి కేరున ఏడ్చింది శాంతి ఏడ్పు వినిపిస్తున్నా ఇందిర ఆలోచనలనుంచి తేరకోలేకపోయింది ఎంతసేపటికీ శాంతి ఏడుపు మానలేదు. గుక్కపెట్టి ఏడుస్తూ మంచము మీదనుంచి క్రిందకు పడిపోయింది. అప్రయత్నంగానే పాపాయినితీసి హృదయానికి హత్తుకుంది తను లేకపోతే తన శాంతి ఏమైపోతుంది. తను ఏమనుకున్నా శాంతి కోసం బ్రతకాలి అన్నమాట. ఆనాడు తనకు దూరమైన శాంతికోసం వెలలేని భర్త అనురాగాన్ని కోల్పోయినా ఈ నాడు మళ్ళీ శాంతి కోసం జీవించాల జీవించక తప్పదు. తనలా ఏ స్త్రీ ఏచిన్న విషయం కొసమో భర్తను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు అనుకుంది. శాంతి తన చీర కొంగులాగి బోసి నవ్వులతో పలకరించింది అమ్మను ఆ చిన్నారి కళ్ళలో "అమ్మా నువ్వు నా కోసం ఉంటావు కదూ" అనే భావం అస్పష్టంగా కనిపించింది ఇందిరకు "నీ కొసం జీవించి ఉంటానమ్మా". అనుకుంటు శాంతిని మరొసారి గుండెకు హత్తుకొంది.

★